డిగ్రీ బ్యాక్‌లాగ్ పరీక్షల ఫీజు తగ్గించాలి

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 24 : కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ ఇయర్ వైజ్ బ్యాక్‌లాగ్ సబ్జెక్టుల పరీక్షల ఫీజు తగ్గించాలని వీసీ ప్రతాపరెడ్డికి బహుజన స్టూడెంట్ ఫెడరేషన్(బీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ కేయూ ఇన్‌చార్జి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బొట్ల మనోహర్ మాట్లాడుతూ డిగ్రీ ఇయర్‌వైజ్ బ్యాక్‌లాగ్ సబ్జెక్ట్‌ల నాన్ సెమిస్టర్ ప్రాసెసింగ్ ఫీజు రూ.3 వేలు, ఒక్క సబ్జెక్ట్‌కు రూ.4 వేలు ఉందని, అలాగే, సెమిస్టర్ ప్రాసెసింగ్ ఫీజు రూ.2 వేలు, ఒక్క సబ్జెక్ట్‌కు రూ.3 వేలు ఉందని, దీంతో ఒక విద్యార్థి ఒక సబ్జెక్టుకు పరీక్ష ఫీజు మొత్తం కలిపి రూ.7 వేలు వరకు అవుతోందన్నారు. పేద విద్యార్థులు అంత చెల్లించలేదరని అన్నారు. ఫీజుల్లో సగం వరకు తగ్గించాలని కోరారు. ఈ సందర్భంగా వీసీ కూడా సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. నాయకులు దాసరి అఖిల్, సయ్యద్ అలీ, శివ కుమార్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Gundelly Pravalika, D/o: Gundelly Chandramouli, W/o: Kashaveni Madhu, Age: 27 years, Occ: House hold, R/o: H.No. 3-17, Rathnagiri village Bheemadevarapally mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages, Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

All that the house with open place admeasuring to an house number 2-30 (Assessment No. 181), admeasuring to an extent of 253.33 Square yards OR 211.78 Square meters, RCC house plinth area 600.00 Square feets & Tin sheet plinth area 282.00 Square feets, within the boundaries
North: House of Gundeti Mohan
South: GP Road
East: Own Road
West: GP Road
is situated at Rathnagiri village Bheemadevarapally mandal of Hanamakonda dist
Date: 24-12-2024
Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అస్సెట్ రికవరీ శాఖ
249/3RT, 1వ అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్, తెలంగాణ-500 038.

అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)
{సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6(2)/8(6)}

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూరిటీ క్రెడిటర్ ఇందులో నిర్దిష్టపరచిన సమయంలోగా బకాయిలు చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీ చేశారు. నిర్దిష్ట కాల వ్యవధిలోగా సదరు నోటీసును పాటించుటలో మీరు విఫలమైనందున అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు మీరు బకాయి మొత్తం చెల్లించలేదు. అందువల్ల ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ తెలిపిన ఆస్తి విక్రయించుట తప్పనిసరి అయినది. ఆస్తి రిజర్వు ధరతో సహా ఇ-వేలం తేదీ మరియు సమయం మరియు ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల, అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీలోగా బ్యాంక్ ద్వారా భరించబడిన తదనంతర వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా బ్యాంక్‌కు బకాయి మొత్తం మీరు చెల్లించినట్లయితే ఆస్తి అమ్మకం కొరకు ఏ విధమైన తదుపరి చర్య తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13 (8)లో తెలిపిన క్లాసిఫికేషన్: ఇంటర్నల్ ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకోవచ్చును.

1 **రుణగ్రహీత పేరు మరియు చిరునామా: 1. M/s తార క్లాసిక్ రెస్టారెంట్ & బార్ ప్రొప్రయిటర్: బిల్లా రమణారెడ్డి,** ఇం.నెం. 1-1-263, 100 అడుగుల రోడ్, ప్రశాంత్ నగర్, కాజీపేట, వరంగల్-506 004. **1) శ్రీ బిల్లా రమణారెడ్డి, తండ్రి: మధుసూదన్‌రెడ్డి,** ఇం.నెం. 1-7-1329, రోడ్ నెం. 5, అడ్వకేట్స్ కాలనీ, బాలసముద్రం, హనుమకొండ-506 001. **హామీదారు: 2) శ్రీ బిల్లా మధుసూదన్‌రెడ్డి, తండ్రి: బిల్లా రాజిరెడ్డి,** ఇం.నెం. 1-7-1329, రోడ్ నెం. 5, అడ్వకేట్స్ కాలనీ, బాలసముద్రం, హనుమకొండ-506 001.
డిమాండ్ నోటీస్ తేది: 02-04-2019 **స్వాధీనత ప్రకటన తేది: 03-06-2019**
మొత్తం బకాయి: 30-11-2024 నాటికి **రూ. 1,85,35,810.14** తదుపరి వడ్డీ, వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో సహా.
స్థిరాస్తి వివరణ
ఆస్తి వివరాలు: వరంగల్ జిల్లా, ఆత్మకూరు మండలం, దామెర గ్రామం ఎల్లక్కిల్ సబ్-స్టేషన్‌కు ఎదురుగా, మెయిన్ రోడ్ వద్దగల సర్వే నెం. 329, 330, 331 & 332 లలో విస్తీర్ణం 6426.93 చ.గజాల నివాసపు ఓపెన్ ప్లాట్స్ నెం.లు 1, 2, 10, 11, 12, 13, 14, 15, 16, 17, 18, 19, 20, 21, 22, 23, 30 & 31 (18 ప్లాట్లు) యొక్క EMD. **సరిహద్దులు:** తూర్పు: 80' R&B రోడ్, పడమర: గౌరు విజయలక్ష్మి యొక్క వ్యవసాయ భూమి, సర్వే నెం. 335/ఇ లో భర్త: శిశుపాల్‌రెడ్డి, ఉత్తరం: దామెర రూబెన్ యొక్క వ్యవసాయ భూమి, తండ్రి: ఆనందం & సర్వే నెం. 335/ఎ లో దామెర ప్రవేన్, తండ్రి: ఆనంద, దక్షిణం: సర్వే నెం. 328/D2 లో డోసర్ (బిల్లా మధుసూదన్‌రెడ్డి) యొక్క వ్యవసాయ భూమి & ఇతరులు.
తేది: 18-12-2024

2 **రుణగ్రహీత(లు) యొక్క పేరు మరియు చిరునామా: మెస్సర్స్ తిష కన్‌స్ట్రక్షన్స్, యజమాని: శ్రీ బిల్లా రవీందర్‌రెడ్డి,** ఇం.నెం. 2-5-380, ఎస్.వి. కాలనీ, జిల్లా కోర్టు వెనుక, నక్కలగుట్ట, హనుమకొండ-506 001. **సహ-దరఖాస్తుదారు/హామీదారు: శ్రీమతి బిల్లా గౌతమి, భర్త: శ్రీ బిల్లా రవీందర్‌రెడ్డి,** ఇం.నెం. 2-5-380, ఎస్.వి. కాలనీ, జిల్లా కోర్టు వెనుక, నక్కలగుట్ట, హనుమకొండ-506 001.
డిమాండ్ నోటీస్ తేది: 16-05-2024 **స్వాధీనత ప్రకటన తేది: 09-11-2024**
మొత్తం బకాయి: 30-11-2024 నాటికి **రూ. 1,05,08,692.42** తదుపరి వడ్డీ, వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో సహా.
ఆస్తి షెడ్యూలు
శ్రీమతి బిల్లా గౌతమికి చెందిన వరంగల్, హనుమకొండ, ఎస్.వి. కాలనీ, అదాలత్ వెనుక, నక్కలగుట్ట వద్దగల 300 చ.గజాల విస్తీర్ణంలో నివాస భవనం ఇం.నెం. 2-5-380 యొక్క EMD (**గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 9324/2013, తేది: 26-10-2013**). **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. (12)లో సత్యనారాయణ యొక్క ఇం.నెం. 2-5-379, దక్షిణం: ప్లాట్ నెం. (14)లో సి.హెచ్. నీరజ యొక్క ఇం.నెం. 2-5-381, తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నెం. 2.
తేది: 17-12-2024

ప్రదేశం: హైదరాబాద్. చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్క్ట్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్రః 8109994456.
NT-326623

CHANGE OF NAME
★I, **Chilumula Rajeswari W/o. Bokka Krishna** (Old Name) R/o 10-113/8, Palakurthy, Jangaon, T.G. hereby declare that I have changed my name to **Bokka Laxmi (New Name).**
NTW-000

CHANGE OF NAME
★I, **YANUMULAPALLI ASHOK** (Old Name) R/o H.No: 10-13-134/IV/503, Sai Ammu Residency, Kashibugga, Chowrastha Warangal-506002, T.G. Have Changed my Name as **YENUMULAPALLY ASHOK** (New Name).
NTW-000

CHANGE OF NAME
I, **MOHAMMED JEELANI QUADRI, S/O, MOHAMMED ABDUL RAHEEM, (New Name),** R/o H.No. 11-23-475, Mominpura, LB. Nagar, Warangal District TG,Have Changed my name from **MOHAMMED JEELANI, S/O. MOHAMMED ABDUL RAHIM (OLD NAME),**To **MOHAMMED JEELANI QUADRI, S/O, MOHAMMED ABDUL RAHEEM(New Name),** and Solemnly Declare.

CHANGE OF NAME
I, **BILQUIS BEGUM (New Name),** R/o H. No. 20-11-150, Sadar Chowk, Fort Warangal, Beside Ajmeri Mosque, Warangal Dist, Telangana State-506002,Have Changed my name from **BILQIS BEGUM(OLD NAME),**To **BILQUIS BEGUM (New Name),** and Solemnly Declare.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

సుందరీకరణ పనులను త్వరగా పూర్తిచేయాలి

భీమదేవరపల్లి : కొత్తకొండ జాతర ఏర్పాట్లపై సమీక్షిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

కలెక్టర్ ప్రావీణ్య

ఎల్కతుర్తి, డిసెంబర్ 24 : ఎల్కతుర్తి చౌరస్తా సుందరీకరణ పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవార పనులను పరిశీలించారు. ప్రధాన రహదారికి ఇరువైపులా రోడ్డు వెడల్పు చేయాలన్నారు. జనవరి వరకు పనులు పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. సుందరీకరణ మ్యాప్‌ను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. కలెక్టర్ వెంట గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకాడే, టౌన్ ప్లానింగ్ అధికారి అజిత్‌రెడ్డి, ఏపీవో రామ రవిందర్, ఈఈ భీమ్ రావు, ఎంపీడీవో విజయ్‌కుమార్ ఉన్నారు.

కొత్తకొండ జాతరపై సమీక్ష

భీమదేవరపల్లి : మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామిని కలెక్టర్ ప్రావీణ్య దర్శించుకున్నారు. అనంతరం కొత్తకొండ జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగుకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని కాజీపేట ఏసీపీ తిరుమల్ తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జాతరలో పారిశుధ్యం లోపించకుండా చర్యలు తీసుకుంటామని డీపీవో రమాకాంత్ తెలిపారు. 24 గంటలు వైద్య సదుపాయం అందుబాటులో ఉంటుందని డీఎంహెచ్‌వో అప్పయ్య తెలిపారు. భక్తుల తాకిడి తగ్గించేందుకు వీఐపీలకు సైతం టికెట్లు తీసుకోవాలని ఈవో కిషన్‌రావును కలెక్టర్ ఆదేశించారు. ఆర్డీవో రాథోడ్ రమేశ్, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో వీరేశం, ఎంపీవో నాగరాజు, ఎల్కతుర్తి సీఐ పులి రమేశ్, ముల్కనూరు ఎస్సై సాయిబాబు పాల్గొన్నారు.

క్రీడల నిర్వహణకు ఏర్పాట్లు

హనుమకొండ : సీఎం కప్ క్రీడల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ప్రావిణ్య ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ ఏ వెంకటరెడ్డి, అధికారులతో కలిసి క్రీడల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి జనవరి 2 వరకు హనుమకొండలోని జేఎన్ఎస్‌లో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారుల కోసం వసతి, భోజనం, రవాణా తదితర సౌకర్యాలను కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి పోటీలను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి అశోక్, డీఎంహెచ్‌వో అప్పయ్య పాల్గొన్నారు. అలాగే, కలెక్టరేట్‌లో టీఎన్జీవోస్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలో కలెక్టర్ ప్రావీణ్య పాల్గొని కేక్ కట్ చేశారు. జిల్లా ప్రజలు, ఉద్యోగులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టీఎన్‌జీ ఓస్ యూనియన్ నేతలకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో గణేశ్, డీఆర్డీఏ పీడీ మేన శ్రీనివాస్, డీఎంహెచ్‌వో అప్పయ్య, ఏటీవో శ్రీనివాస్‌రెడ్డి, అన్వర్, జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేశ్, కేంద్ర సంఘం నేతలు శ్యాంసుందర్, కత్తి రమేశ్, రాము నాయక్ పాల్గొన్నారు. కాగా, కలెక్టర్‌ను మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు. అనంతరం డీఆర్‌డీవో, టీజీవో ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ జగన్మోహన్‌రావును కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో పెద్ది ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

కొత్త ఉద్యోగులతో డీఆర్‌వో గణేశ్, కలెక్టరేట్ ఏవో గౌరీశంకర్

30 మంది జూనియర్ అసిస్టెంట్లకు పోస్టింగ్

హనుమకొండ, డిసెంబర్ 24 : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్ -4 పరీక్ష ద్వారా హనుమకొండ జిల్లాకు కేటాయించిన జూనియర్ అసిస్టెంట్లకు మంగళవారం పోస్టింగ్ ఉత్తర్వులు అందజేశారు. జిల్లా నుంచి ఎంపికైన 34 మందిని రెవెన్యూ శాఖకు ప్రభుత్వం కేటాయించింది. వీరిలో 32 మంది జాయినింగ్ రిపోర్టు ఇవ్వగా సోమవారం మెరిట్ ఆధారంగా కౌన్సెలింగ్ నిర్వహించి, సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేసినట్లు కలెక్టరేట్ అధికారులు తెలిపారు. అయితే, వీరిలో 30 మంది రిపోర్టు చేయగా మరో ఇద్దరు(ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారు) రిపోర్టు చేయలేదని అధికారులు చెప్పారు. రిపోర్టు చేసిన 30 మందిలో 11 మందిని కలెక్టరేట్‌కు, హనుమకొండ ఆర్‌డీవో ఆఫీసుకు నలుగురు, పరకాల ఆర్‌డీవో ఆఫీసుకు నలుగురు, ఆత్మకూర్, భీమదేవరపల్లి, ధర్మసాగర్, ఎల్కతుర్తి, హసన్‌పర్తి, హనుమకొండ, నడికూడ, పరకాల, శాయంపేట తహసీల్దార్ కార్యాలయాలకు ఒక్కొక్కరి చొప్పున తొమ్మిది మంది, ఎల్ఆర్ ఏటీ కోర్టుకు ఇద్దరిని కేటాయిస్తూ మంగళవారం కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కౌన్సెలింగ్‌లో డీఆర్‌వో వైవీ గణేశ్, కలెక్టరేట్ ఏవో, గౌరీశంకర్, సీనియర్ అసిస్టెంట్ ఎండీ ఇర్ఫాన్ సోహెల్ పాల్గొన్నారు.



రవీంద్రభారతిలో రమేశ్‌ను సన్మానిస్తున్న సంఘం బాధ్యులు

జానపద కళాకారుడికి సత్కారం

నడికూడ, డిసెంబర్ 24 : రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, యువకళావాహిని, సారిపల్లి కొండలరావు సౌజన్యతో మండల కేంద్రానికి చెందిన తెలంగాణ జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి తాళ్ల రమేశ్‌ను హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సోమవారం నగదు పురస్కారంతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డా. కేవీ రమణాచారి, సంగీత నాటక అకాడమీ చైర్మన్ అలేఖ్య పుంజాల, సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల పాల్గొన్నారు.

వంట మనిషిపై వార్డెన్ ఫిర్యాదు

కమలాపూర్, డిసెంబర్ 24 : మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో ఔట్ సోర్సింగ్ వంట మనిషిగా పనిచేస్తున్న జ్యోతిపై హాస్టల్ వార్డెన్ రాజన్న మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొంతకాలంగా జ్యోతి హాస్టల్‌లో సరిగా వంట చేయకుండా పిల్లలను ఇబ్బందులకు గురిచేస్తున్నది. హాస్టల్‌లోని వస్తువులను బయటకు తరలిస్తూ పిల్లలకు నాణ్యమైన ఆహారం వండడం లేదు. వంట మనిషి జ్యోతిని తొలగించాలని పిల్లలు ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారులకు తెలిపినట్లు వార్డెన్ చెప్పారు. దీంతో డిసెంబర్ 2న వంట మనిషి జ్యోతిని తొలగించారు. కాగా, వంటమనిషిగా తొలగించడంతో మేడారం న్యూస్ విలేకరితో తనను బెదిరింపులకు గురిచేస్తున్నదని, ఆమెతో తనకు ప్రాణ భయం ఉందని పోలీసులకు వార్డెన్ రాజన్న ఫిర్యాదు చేశాడు.

మాట్లాడుతున్న బిల్లా మహేందర్

దివ్యాంగ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

హనుమకొండ, డిసెంబర్ 24 : దివ్యాంగ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు బిల్ల మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండలోని సుబేదారి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ దివ్యాంగ ఉపాధ్యాయులకు గతంలో పీఆర్సీ కమిటీ చేసిన ప్రతిపాదన ప్రకారం అదనంగా ఏడు సెలవులు మంజూరుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. అలాగే, ఉన్నత చదువుల నిమిత్తం ఉద్యోగ, ఉపాధ్యాయులకు రెండేళ్ల వేతనంతో కూడిన సదుపాయం కల్పించడంతో పాటుగా దివ్యాంగ ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించిన మార్గదర్శకాల్లో మార్పులు చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు కొల్లు నర్సమ్మ, బోనగిరి రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు వాసుదేవరెడ్డి, వీ నారాయణరెడ్డి, కడుదుల సోమన్న, గుండు ప్రభాకర్, బొప్పి ఉమారాణి, చిగురుమామిడి రాజమౌళి, పొలసాని వెంకన్న పాల్గొన్నారు.

'ఓపెన్' పది, ఇంటర్ అడ్మిషన్లకు 30 వరకు గడువు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 24: తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ కోర్సుల్లో అడ్మిషన్లు పొందేందుకు ఈ నెల 30 వరకు అవకాశం కల్పిస్తున్నట్లు డీఈవో డీ వాసంతి, వరంగల్ ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ అనగోని సదానందం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాకు చెందిన ఆసక్తిగల అభ్యర్థులు తమ సమీపంలోని ఉన్నత పాఠశాల, కాలేజీల్లో సంప్రదించాలని కోరారు. విద్యార్థులు స్వయంగా అడ్మిషన్ ఫీజును www.telanganaopenschool.org వెబ్‌సైట్ ద్వారా చెల్లించి, రసీదు పొంది అడ్మిషన్ ఫారంతో పాటు ఈనెల 31న సమర్పించాలని సూచించారు. వివరాలకు ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సదానందం 93460 20003, 93963 37572 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

మొరం తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు, జేసీబీ సీజ్

ఐదుగురిపై కేసు నమోదు

శాయంపేట, డిసెంబర్ 24 : అక్రమంగా మొరం తరలిస్తున్న ట్రాక్టర్, జేసీబీని సీజ్ చేసి ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జక్కుల పరమేశ్ మంగళవారం తెలిపారు. శాయంపేట పరిధిలోని నల్లకుంట నుంచి అక్రమంగా మొరం తరలిస్తున్నట్లు సోమవారం రాత్రి సమాచారం రావడంతో పోలీసులు మూడు ట్రాక్టర్లు, జేసీబీని పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన బూర్గుల రాజ్‌కుమార్ చెరువు మట్టిని తవ్వి ట్రాక్టర్లలో తరలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు ట్రాక్టర్ డ్రైవర్లు దైనంపెల్లి రాజు, నాగులగాని నాగరాజు, దైనంపెల్లి విజయ్, జేసీబీ ఆపరేటర్ ఆసీస్‌కుమార్, రాజ్‌కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఆయిల్ పామ్ తోట దగ్ధం

నడికూడ, డిసెంబర్ 24 : ప్రమాదవశాత్తు ఆయిల్ పామ్ పంటకు నిప్పంటుకుంది. వివరాల్లోకి వెళితే.. నడికూడ గ్రామానికి చెందిన గోనెల హరిమోహన్ రెండేళ్లుగా తన భూమిలో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్నాడు. అతడి పక్క భూమి చొక్కారావుకు చెందినది. ఆ భూమిని గ్రామానికి చెందిన దుప్పటి యేసు కౌలుకి తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. కాగా, యేసు వరి మొదళ్లకు నిప్పు అంటించగా మంటలు ఎగిసి పడి ఆయిల్ పామ్ తోట కాలిపోయింది. దీనికి కారకులైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివకృష్ణ తెలిపారు.

చికిత్స పొందుతూ తాపీమేస్త్రీ మృతి

ఐనవోలు, డిసెంబర్ 24 : బిల్డింగ్‌పై నుంచి కింద పడిన తాపీమేస్త్రీ ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా బుద్ధవనం గ్రామానికి చెందిన వడపాకు లోకేశ్(34) తాపీ మేస్త్రీగా పనిచేస్తున్నాడు. వెంకటాపురం, వనమాలకనపర్తి తదితర గ్రామాల్లో సుమారు 8 ఏళ్లుగా పలు భవనాలు నిర్మించాడు. ఇటీవల వెంకటాపురంలో మౌనికకు చెందిన ఓ ఇల్లు నిర్మించి, అందులోనే కిరాయికి ఉంటున్నాడు. అయితే, సోమవారం రాత్రి ఆ ఇంట్లో మొదటి అంతస్తు నుంచి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అయితే, ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. దీనిపై జఫర్‌గడ్ ఏఎస్సై రాజమౌళిని వివరణ కోరగా మృతుడి కుటుంబ సభ్యులు ఏపీ నుంచి ఇంకా రాకపోవడంతో ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఏడుగురికి జరిమానా

శాయంపేట, డిసెంబర్ 24 : మండలంలోని వివిధ గ్రామాల చెందిన సాయిచరణ్, సయ్యద్ జహంగీర్, శివప్రసాద్, దానబోయిన రాజు, గజ్జి ఐలయ్య, రాజేందర్, మహ్మద్ సుల్తాన్ మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసుల తనిఖీల్లో పట్టుబట్టారు. వీరిని మంగళవారం పరకాల సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా వారికి రూ.7050 జరిమానా విధించినట్లు ఎస్సై జక్కుల పరమేశ్ తెలిపారు.

బాక్స్ డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేయాలి

గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

వరంగల్, డిసెంబర్ 24 : వరద ముంపు నివారణ కోసం జూపార్క్‌లో బాక్స్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కుడా, బల్దియా అధికారులతో కలిసి మంగళవారం ఆమె జూపార్కు, భద్రకాళీ బండ్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అడ్వకేట్ కాలనీ, నందిహిల్స్ కాలనీ నుంచి వచ్చే వరద నీరు ప్రభావాన్ని నివారించడానికి బాక్స్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలన్నారు. భద్రకాళీ చెరువులో నీటి తొలగింపు పూర్తయిన క్రమంలో పూడికతీత పనులు చేపట్టేందుకు ఉన్న అవకాశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువులో మిగిలిపోయిన గుర్రపు డెక్క అవశేషాల నుంచి ఫైబర్ సేకరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

డ్రైనేజీ నిర్మాణ పనులపై క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

మహిళా సంఘాలకు శిక్షణ ఇచ్చి ప్రోత్సహించి ఉపాధి పొందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కుడా ప్లానింగ్ అధికారి అజిత్‌రెడ్డి, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, కుడా ఈఈ భీమ్‌రావు, బల్దియా ఈఈలు సంతోష్‌బా